
అడపా చిరంజీవి
డాన్సింగ్ డాల్

# డాన్సింగ్ డాల్

రచన

**అడపా చిరంజీవి**

9989043117

రచయిత చిరునామా:

**అడపా చిరంజీవి**

302, శ్రీసాయి నివాస్, ప్లాట్ నెం. 4,

ఎల్.ఐ.సి. కాలనీ, శ్రీనగర్ కాలనీ పోస్ట్,

హైద్రాబాద్-73.

e-book (kinige.com): April, 2015

© సర్వహక్కులు రచయితవి

కవర్ డిజైన్: **శ్రీకర్**

9441188360

srikar.arts@gmail.com

బుక్ వర్క్: **ముమ్మడి హరి ప్రసాద్**

వెల: 60/-



**శ్రీకృష్ణదేవరాయ పబ్లికేషన్స్,**

302, శ్రీసాయి నివాస్, ప్లాట్ నెం. 4,

ఎల్.ఐ.సి. కాలనీ, శ్రీనగర్ కాలనీ పోస్ట్,

హైద్రాబాద్-73.

# అడపా చిరంజీవి  రచనలు

1. గాలిబంగ్లా
   (జ్యోతిచిత్ర వారపత్రిక సినిమా నవలల పోటీలో ఉత్తమ ద్వితీయ బహుమతి రూ. 2,500/- గెలుపొందిన రచన)
2. ట్రంప్ కార్డ్
3. మృత్యుసింహాసనం
   (ఆంధ్రభూమి వారపత్రిక నవలల పోటీలో కన్సొలేషన్ బహుమతి రూ. 2,500/- గెలుపొందిన అడ్వెంచరస్ థ్రిల్లర్ నవల)
4. హవేలి
   (ప్రియదత్త వారపత్రిక సీరియల్)
5. మృతసంజీవిని
   (ఉదయం దినపత్రిక సీరియల్)
6. యమడేంజర్
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)
7. ఆఖరి క్షణం
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)
8. మరణ ముహూర్తం
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)
9. ప్రేమపోరాటం
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)
10. నిశాచరుడు
11. రాబందుల రాజ్యం
12. సహస్రాక్షుడు

13. మరణ సరిహద్దు
14. దోషి
15. క్షణమొక యుగం
16. చీకటి కళ్లు
17. యమధర్మం
18. కింజోరి
19. యమపాశం
20. ది జంగిల్
21. ప్రవరాఖ్యుడు
22. మేరానామ్ జోకర్
(హాస్యకథా మణిహారం)
23. వనరాణితో రేరాజు
(శృంగార కథామంజరి)
24. ఈకథకు ముగింపు లేదు
(కరుణ రస కథామాలిక)
25. దెయ్యాలతో దెబ్బలాట
(భయానక రస కథాజగత్తు)
26. ప్రేమాలయం
27. కపాలదుర్గం
(చిన్నారిలోకం మాసపత్రిక సీరియల్)
28. వజ్రాల దీవి
29. కోటలో పాగా
30. రవ్వల మేడ
31. మాట్లాడే కోతి - మాయా తివాసి

# డాన్సింగ్ డాల్

**రా**యల్ కాసినోలోకి అడుగు పెట్టాడు సీక్రెట్ ఏజెంట్ విక్రాంత్. సూటు బూటులో టిప్‌టాప్‌గా వున్న అతడు కనుచివర్ల నుంచి నలువైపులా గాలించాడు.

అక్కడంతా ఒకటే సందడిగా వుంది. డబ్బును మంచినీళ్లలా వెదజల్లే ఆటల్లో మునిగి తేలుతున్నారు జనం. ముంబాయి నగర శివార్లలో వున్న ఆ జూదగృహంలో మోసానికి తావులేదనే మాట ప్రచారం కావడంతో అబ్బాయిలతో పోటీపడి అమ్మాయిలు కూడా ఎక్కువగా వస్తుంటారు.

ముందుకు నడిచాడు విక్రాంత్. అతని నడకలో ఒక హుందాతనం వుంది. ముఖంలో తేజస్సు వుంది. చూపుల్లో పవర్ వుంది. అది ఎంత గొప్ప మనిషినైనా కొన్ని క్షణాలు నిలబెట్టేయగలదు.

ఒకచోట విశాలమైన టేబుల్ మీద తీర్థాలలో కనిపించేలాంటిచక్రాన్ని తిప్పుతున్నాడో మధ్య వయస్కుడు. అయితే ఇది కాస్త చిన్నది. చక్రం ముందు నెంబర్స్ చార్ట్ వుంది.

చక్రం ఆగింది. ఓడినవాళ్ల క్వాయిన్స్ తనవైపు లాక్కుని క్యాష్‌బాక్స్‌లో వేసుకున్నాడు అతను. అక్కడ ఉన్న ఓ అందాల సుందరి ముఖం చిన్నబోవడం గమనించాడు విక్రాంత్. లోపలికి వచ్చే ముందే కరెన్సీని క్యాయిన్స్‌గా మార్చుకున్న అతడు జేబులోంచి పది కాయిన్స్ తీసి రెండో నెంబర్ మీద పెట్టాడు. ఆటాడుతున్న మిగతావాళ్లు వేరే వేరే నెంబర్ల మీద పందెం కాశారు.

చిన్న శబ్దం చేస్తూ చక్రం గిర్రున తిరిగింది. మెల్లగా వేగం తగ్గుతూ, రెండో నెంబర్ మీద ఆగింది. క్యాష్‌బాక్స్ నుంచి వంద కాయిన్స్ విలువ చేసే కాయిన్ తీసి విక్రాంత్‌కి ఇచ్చాడు మధ్యవయస్కుడు. అక్కడ మూగిన వాళ్లంతా అతడివైపు ఆశ్చర్యంగా చూశారు. టైట్ బ్లూ జీన్స్ మీద రెడ్ టీ షర్ట్ ధరించిన ఆ పరువాల సుందరి విక్రాంత్ ముఖంవైపే చూస్తూ తనవద్ద మిగిలిన నాలుగు కాయిన్స్ బ్యాక్ పాకెట్‌లోంచి బయటికి తీసింది.

విక్రాంత్ రెండు కాయిన్స్ తీసి ఆరో నెంబర్ మీద పెట్టాడు. వెంటనే ఆ సుందరి నాలుగు కాయిన్స్‌ని అదే నెంబర్ మీద పెట్టింది. జనం మధ్యలోంచి తప్పుకుంటూ వచ్చి విక్రాంత్ పక్కకి వచ్చి నిలబడింది.

అతడివైపు చూసి పలకరింపుగా నవ్వింది. విక్రాంత్ చిరునవ్వు నవ్వాడు.

చక్రం గిర్రున తిరిగింది. చక్రంకంటే వేగంగా ఆమె గుండె కొట్టుకో సాగింది. ఈ ఆట పోయిందంటే ఇంటికి వెళ్లడానికి తన దగ్గర చిల్లర డబ్బులు కూడా లేవని ఆమెకి తెలుసు.

చక్రం ఆగింది. ఆమె హుషారుగా అరిచింది. విక్రాంత్‌కి, ఆమెకి పదిరెట్లు చొప్పున విలువైన కాయిన్స్ అందించాడు మధ్యవయస్కుడు.

“మీతో కొంచెం మాట్లాడాలి” అంటూ విక్రాంత్ వైపు చూసిందా పరువాల బొమ్మ.

కాయిన్స్ జేబులో వేసుకుంటూ భుజాలు ఎగరేసి, కాస్త పక్కకి వచ్చాడు అతడు.

"మీరు నాకో సహాయం చెయ్యాలి" అచ్చమైన తెలుగులో అడిగింది ఆమె.

ప్రశ్నార్థకంగా చూసిన అతడితో నిర్మొహమాటంగా "నా తరుపున మీరు పేకాట ఆడగలరా?" అడిగింది.

విక్రాంత్ ఆమె వైపు ఆశ్చర్యంగా చూసి మందహాసం చేస్తూ, "రెండు ఆటలు గెలిచినంత మాత్రాన నేను గొప్ప జూదగాణ్ణని అనుకుంటున్నారా? ఇది నాకు వ్యసనం కాదు.. ఆటవిడుపు. ఎప్పుడూ ఉద్యోగధర్మంగా తిరిగే నాకు చాలా అరుదుగా ఇలా సమయం చిక్కినప్పుడు కాసినోకి వస్తుంటాను. ఖచ్చితంగా ఓడిపోతానని అనుకుంటూనే ఆట మొదలుపెడతాను. చిత్రంగా గెలుస్తుంటాను. కానీ అన్ని సమయాలూ మనవి కాదు" అని సూటిగా చూశాడు.

కొన్ని క్షణాలు అతణ్ణి అలాగే చూసి "ఎందుకో తెలీదు, మీరు నన్ను గెలిపించగలరని నమ్మకం కలిగింది. నేనే గెలిస్తే ఓ పెద్ద సమస్య నుంచి బయటపడతాను" అన్నదామె.

"ఏమిటి మీ సమస్య. అభ్యంతరం లేకపోతేనే చెప్పండి..."

"నా పేరు దివ్య. మా నాన్నగారు వ్యాపారంలో ఫ్రెండ్స్ వల్ల మోసపోయారు. మా కుటుంబం రోడ్డున పడింది. నేను, మా అక్క ప్రైవేటు కంపెనీల్లో చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ మా తల్లిదండ్రుల్ని పోషిస్తున్నాం. మా అక్క ఓ అబ్బాయిని ప్రేమించింది. పేరుకి ప్రేమ వివాహాలు జరుగుతున్నా కట్నమే ప్రధాన పాత్ర పోషిస్తోంది. ప్రేమ పెళ్ళికి ఒప్పుకున్న అబ్బాయి తల్లిదండ్రులు అయిదు లక్షలు కట్నం అడిగారు. ఇంట్లో వున్న బంగారం అమ్మి, మేము కూడబెట్టిందీ కలిపి ఒక లక్ష రూపాయలు పోగయ్యింది. తక్కువ

ఖర్చుపెట్టినా ఆ డబ్బు వీధి గుడిలో పెళ్ళికి సరిపోతుంది. కట్నం సొమ్ము మాత్రం పోగవ్వలేదు. ఏం చెయ్యాలో తెలీక కొన్ని రోజులుగా మాకెవరికి నిద్రలు లేవు. నాలుగు రోజుల్లో డబ్బు ఇవ్వకపోతే పెళ్ళి కాన్సిల్ అవుతుంది. ఈ విషయం తెలిసిన నా స్నేహితురాలు ఈ సలహా చెప్పింది. కాసినోలో ఆటాడి డబ్బు గెలవమని. నా మెడలోని గొలుసు అమ్మి, ధైర్యం చేసి ఇక్కడికి వచ్చాను. తొమ్మిది వేలు పోగొట్టుకున్నాను. మీతోపాటు ఆట వేసి పోయిందంతా తిరిగి రాబట్టుకున్నాను. మీరు నాకు సహాయం చేస్తే మా అక్క పెళ్ళి అయిపోతుంది. అయిదు లక్షలు గెలిస్తే చాలు...” అంటూ ప్రాధేయపూర్వకంగా అతడివైపు చూసింది దివ్య.

విక్రాంత్ కొన్ని క్షణాలు ఆలోచించి, “ఒకవేళ మనం ఓడిపోతే...” అని అడిగాడు.

“మా అక్కకి పెళ్లి యోగం లేదనుకుంటాను” అన్నది దిగాలుగా.

“నిన్ను గెలిపిస్తే నాకేమిటి లాభం!” అని అతడు ప్రశ్నించేసరికి ఆమెకి చెప్పలేనంత సంతోషం వేసింది.

“మీరు ఏమడిగినా ఇస్తాను!” నిర్మొహమాటంగా అన్నది.

“ఏమడిగినా ఇస్తావా?” అంటూ సూటిగా చూశాడు విక్రాంత్.

అతడి భావాన్ని గ్రహించినట్టు ఏదేదో వూహించుకుని సిగ్గుపడిపోయింది దివ్య. అతడి కళ్లలో కళ్లుపెట్టి చూస్తూ “నావద్ద నుంచి మీకు ఏం కావాలన్నా తీసుకోండి. మీరు ఏమడిగినా ఇస్తాను!” అంటూ కవ్వింపుగా చూసింది.

“అయితే పద...” అంటూ ప్లేయింగ్ కార్డ్స్ ఆడుతున్న వింగ్ దగ్గరికి కదిలాడు విక్రాంత్. అతడి వెంట నడిచిందామె.

అక్కడ కొన్ని టేబుల్స్ చుట్టూ కూర్చున్న చతుర్ముఖ శిఖామణులు పేకాట

పారాయణం చేస్తున్నారు. రమ్మీ, రన్‌మోర్, డంకాపలాస్‌లాంటి ఆటలు జోరుగా సాగుతున్నాయి. కరెన్సీకి కౌంటర్‌గా ఏర్పాటు చేసిన కాయిన్స్ చేతులు మారుతున్నాయి. హుషారుతో ఈలలు, నవ్వులు, కేరింతలు....!

యమబిజీగా వున్న ఆ వాతావరణం చూసి విక్రాంత్ పెదవి విరుస్తూ "మనకి పార్టనర్ దొరికేలా లేదు" అన్నాడు.

అప్పుడే వాళ్లని గమనించిన ఓ వృద్ధుడు గబగబా వాళ్లని సమీపించి "పేకాట పార్టనర్ కోసం వెదుకుతున్నారా సర్!" అని హిందీలో అడిగాడు.

విక్రాంత్ తల వూపాడు.

"అటువైపు చూడండి సర్..." అంటూ ఓవైపు చూపించాడా వృద్ధుడు.

ఆ ఇద్దరూ అటు చూశారు.

ఆరడుగుల దూరంలో ఆల్కహాల్ కౌంటర్‌ని ఆనుకుని నిలబడి వున్న ఓ పెద్దమనిషి అదే పనిగా చేతులు నలిపేసుకుంటున్నాడు. ఎత్తుగా లావుగా వున్నాడు. బట్టతల, గుబురు మీసాలతో కాస్త గంభీరంగానే కనిపిస్తున్నాడు.

"చూశారుగా...బాగా డబ్బున్న మనిషి. ఈ టైముకి పేకాట ఆడకుండా వుండలేడు. పార్టనర్ దొరకక, టెన్షన్ ఆపుకోలేక చేతులు నలుపుకుంటున్నాడు. ఎవరైనా దొరికితే చెప్పమని నాకు చెప్పాడు. అయితే ఆయనకి నచ్చిన ఆట మీరు ఆడాలి. దానికి సిద్ధపడితే..." అంటూ మాటలు ఆపేశాడు ఆ వృద్ధుడు.

దివ్య ఆతృతగా అతడి ముఖంలోకి చూసింది.

"సరే.. ఆ మీసాల రాయుడికి చెప్పు" అన్నాడు విక్రాంత్.

వృద్ధుడు గబగబా అటు వెళ్ళి చెప్పగానే ఆయన గంతేసినంతగా సంబర పడిపోయాడు. కోటు జేబులోంచి కొన్ని నోట్లు తీసి అతని చేతిలో పెట్టాడు. క్షణాలమీద అరెంజ్‌మెంట్స్ చేశాడా వృద్ధుడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Dancing+Doll**

* * *